క్లుప్తంగా

పారిశుద్ధ్య సామగ్రి వితరణ



పారిశుద్ధ్య సామగ్రిని అందజేస్తున్న కార్యదర్శి సుబ్రహ్మణ్యం

బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలోని కనమ నంబేడులోని ఏకలవ్య గురుకుల పాఠశాలకు గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తన సొంత నిధులతో శనివారం పారిశుద్ధ్య సామగ్రిని ప్రిన్సిపల్ ధర్మేంద్రసింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలను సందర్శించినప్పుడు బాత్‌రూమ్‌లు అపరిశుభ్రంగా ఉండడం, పారిశుద్ధ్యానికి సంబంధించిన పరికరాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుండటం గమనించి రూ.15 వేలు విలువ చేసే సామగ్రిని ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సునీల్ పాల్గొన్నారు.

దారి సౌకర్యం కల్పించండి

బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలోని గాజుల పెళ్లూరులోని పంట పొలాల్లోకి వెళ్లటానికి దారి సౌకర్యం కల్పించాలని శనివారం రెవెన్యూ సదస్సులో రైతులు విన్నవించారు. దీంతో తహసీల్దార్ సుబ్రహ్మణ్యం పొలాల వద్దకు వెళ్లి దారిని పరిశీలించారు. పంటల కోసం యూరియా బస్తాలను తీసుకెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తహసీల్దారుకు విన్నవించారు. రికార్డులను పరిశీలించి, పొలాలకు దారి సౌకర్యం ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

వాహనదారులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐ జయచంద్ర

రేణిగుంట(ఏర్పేడు): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఏర్పేడు సీఐ జయచంద్ర తెలిపారు. ఏర్పేడులో శనివారం సాయంత్రం హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. 'తల మీదే – రక్షణ మీదే'.. ఒక తలపోతే, రెండో తల పొందలేరు నాలాగా అని వినాయకుడి పోస్టర్ పెట్టి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పకుండా ధరించాలని, లేనిపక్షంలో భారీ జరిమానాలు తప్పవని సీఐ హెచ్చరించారు.

ఓవర్ లోడింగ్ టిప్పర్ల పరిశీలన

సత్యవేడు : మండలంలోని కంకరు క్వారీల నుంచి చెన్నై తరలిస్తున్న టిప్పర్లు అధిక లోడ్‌తో వెళ్తే చర్యలు తీసుకుంటామని సీఐ మురళీ నాయుడు అన్నారు. శనివారం సత్యవేడు నుంచి చెన్నై , ఇతర ప్రాంతాలకు వెళుతున్న టిప్పర్లను సీఐ తనిఖీ చేశారు. కంకరు, డస్టు మితిమీరి వేసి ఉన్న టిప్పర్లకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రోడ్డు నిబంధనలను టిప్పర్ యజమానులు పాటించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆయకట్టు చైర్మన్‌కు అభినందన

వరదయ్యపాళెం : ఇటీవల జరిగిన సాగునీటి ఆయకట్టు ఎన్నికల్లో మండలంలోని నెల్లటూరు తాగేలి వద్ద ఉన్న సున్నపు కాలువ చైర్మన్‌గా ఉమ్మడి రమేష్‌బాబు ఏకగ్రీవమయ్యారు. ఆయన వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు కావడంతో శనివారం మండల పర్యటనకు వచ్చిన నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సున్నపు కాలువ ఆయకట్టు చైర్మన్ రమేష్‌బాబును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

వృద్ధుడికి వైద్యసేవలు



సత్యవేడు : దాసు కుప్పం పంచాయతీ పరిధిలోని బృందావనం (ఎస్‌డబ్ల్యూయపీసీ కేంద్రం) వద్ద గుర్తు తెలియని వృద్ధుడు స్పృహ తప్పి పడి ఉండడంతో సమాచారం అందుకొన్న ఎస్‌ఐ రామస్వామి వృద్ధుడిని సత్యవేడు కమ్యూనిటీ వైద్యశాలలో చేర్పించి వైద్యసేవలు అందించారు. వృద్ధుడి వివరాలు తెలియలేదని, గుర్తించిన వారు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ కోరారు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి విడుదలకు డిమాండ్

శ్రీకాళహస్తి : పెండింగ్‌లోని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల, వసతి దీవెన వెంటనే విడుదల చేయాలని , నారా లోకేష్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి ముని చందు, ఏరియా అధ్యక్షుడు శివ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ముకేష్ ,చైతు, సల్మాన్, అంకయ్య పాల్గొన్నారు.

గొబ్బెమ్మ గ్రామోత్సవం



శనేశ్వరునికి హారతులు సమర్పిస్తున్న ఆలయ పురోహితులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం శనేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ధనుర్మాసం సందర్భంగా పట్టణంలో గొబ్బెమ్మ ఉత్సవం జరిగింది. ఈమేరకు అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి పట్టణ నాలుగు మాడవీధుల్లో ఊరేగించారు.

అంబరాన్నంటిన జగన్ జన్మదిన సంబరాలు







సత్యవేడు : అన్నదానం చేస్తున్న నూకతోటి రాజేష్, రేణిగుంట అక్షయ క్షేత్రంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, నాగలాపురం : వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు

సత్యవేడు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలు సంతోషంగా ఉండేవారని అటువంటి పాలన అందించిన జననేత వందేళ్లు జీవించాలని వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ పేర్కొన్నారు. శనివారం సత్యవేడులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సంబరాలు అంబరాన్నంటాయి. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు, పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్నను గెలిపించుకొంటేనే జనరంజక పాలన కొనసాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కే. సుశీల్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు బీరేంద్రవర్మ, భానుప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, సర్పంచ్ రమేష్, ఎంపీ రవి, జిల్లా మహిళ కార్యదర్శి మస్తానీ, సర్పంచులు రవిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోవిందస్వామి , శేఖర్ రూబెన్, ఆనందరెడ్డి, పునిదకుమార్, ఆరూరు శేఖర్, గోవిందస్వామి, మునివేలు, శ్రీనివాసులు రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, పళణి, ఎంపీటీసీలు సరవన, మోహన్ రెడ్డి, కృష్ణయ్య, సురేష్, చిన్నబ్బ, మునీశ్వరయ్య పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి : పట్టణంలో వైఎస్సార్ సర్కిల్ వద్ద శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ వద్ద వాసుదేవ నాయుడు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు , పాలు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కష్టారెడ్డి, తొట్టంబేడు ఇన్‌చార్జ్ వాసు నాయుడు, ప్రభాకర్ రెడ్డి, చంద్రయ్య నాయుడు, పసల కృష్ణయ్య, భాస్కర్ ముదిరాజ్, కంట ఉదయ్ కుమార్, శ్రవణ్ కుమార్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, ఫాజల్, జిలాని, వల్లం గోపి, చెర్లోపల్లి శ్రీనివాసులు, డాక్టర్ శంకర్, మైనంపాటి మస్తాన్, వేలూరు రమేష్, అశ కిరణ్, ధన, కళ్యాణ్ కుమార్, ముని రెడ్డి, మునికుమార్, శంకర్, గంగాధర్ ముదిరాజ్, శేఖర్, సుధాకర్ రెడ్డి, ప్రసాద్, ఈశ్వర్ సాయి పాల్గొన్నారు.

రేణిగుంట, ఏర్పేడు మండలాల్లో ..

రేణిగుంట : రేణిగుంట, ఏర్పేడు మండలాల్లో ఘనంగా జరిగాయి. రేణిగుంట అక్షయ క్షేత్రంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ సిద్దాగుంట సుధాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్ జన్మదిన కేకును కోసి అక్షయ క్షేత్రంలోని దివ్యాంగులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జువ్వల దయాకర్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు ఆవుల మునివెంట్రామిరెడ్డి, నగేషం, కోఆప్షన్ సభ్యుడు హసన్, నాగరాజు పాల్గొన్నారు.

ఏర్పేడులో...: ఏర్పేడులోని పార్టీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ జముళ్ల శ్రీనివాసులు, సర్పంచ్ నల్లపాళెం శివయ్య, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సర్పంచులు జయముని, మునిరామయ్య, రాజేశ్వరి, రాజశేఖర్‌రెడ్డి, రామయ్య ఆచ్చారి, మునిరత్నంరెడ్డి, గాలి గుణశేఖర్‌నాయుడు, చెంగల్రాయులు, సాంబయ్య, లోకేష్‌యాదవ్, ప్రభు, సునీల్, మణిరాజు, సుధాయాదవ్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఇసుకతాగేలిలో సర్పంచ్ గురవమ్మ ఆధ్వర్యంలో మహిళలు రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.





శ్రీకాళహస్తి : ప్లేట్లు పంపిణీ చేస్తున్న అంజూరు శ్రీనివాసులు, నారాయణవనం : పేదలకు అల్పాహారాన్ని అందిస్తున్న రాజేష్, నేతలు

ప్రజా సంక్షేమ నాయకుడు

నారాయణవనం : నారాయణవనంలో ఘనంగా నిర్వహించారు. ప్రజల సంక్షేమానికి పని చేసిన ఏకైక నేత వైఎస్ జగన్ అని సత్యవేడు ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ అన్నారు. పార్టీ జెండాను ఎగురవేసి, కేక్‌ను కోసి సంబరాలు జరుపుకున్నారు. వీరరాఘవస్వామి దేవస్థానం, కొండల చెరువు, తుంబూరు, జీఎస్ కండ్రిగలలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా జరుపుకున్నారు. నాయకులు బీరేంద్ర, భానుప్రకాష్‌రెడ్డి, అన్నాదొరై, కిరణ్, పార్టీ మండల కన్వీనర్ సొరకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి, నాయకులు రాజారెడ్డి, పళణిరెడ్డి, గురుస్వామి, దొరైరాజ్, సుబ్రమణ్యంయాదవ్, శంకరయ్య, అశోక్, హేమచంద్రారెడ్డి, సర్పంచ్‌లు సాయిరవి, సుబ్రమణ్యంరెడ్డి, నాగూరు, తుంబూరు నాగూరు, గుణశేఖర్, మురళి, ఎంపీటీసీ సభ్యులు శివశంకర్, రవి, పొన్నుస్వామి, శంకరయ్య పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత

వరదయ్యపాళెం : పేద ప్రజలకు ఆర్థిక భరోసా ఇచ్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వరదయ్యపాళెంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కోసి స్థానికులకు తినిపించారు. అలాగే స్థానిక ప్రజలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, బీరేంద్ర వర్మ, దామోదర్‌రెడ్డి, చిన్నా, హరిబాబురెడ్డి, పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, వినోద్ యాదవ్, దుడ్డు వేణు, వీరభద్రం, కవిత, శోభన్ యాదవ్, నానిరెడ్డి, మహేంద్ర, శివా యాదవ్, గిరి రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు.

నాగలాపురం : అపరంజిరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు అపరంజి రాజు, చిన్నదొరై సుధా, శ్యామ్, మోహన్ మొదలియార్, మనోహర్ రాజు, వజ్రవేలు, హరిబాబు, కులశేఖర్ రెడ్డి, మధన్ మోహన్ రెడ్డి, దేశప్పన్, ఎల్.సురేష్, ఉదయ్ కుమార్ రెడ్డి, ఉదయ్ ముత్తు, దేశన్, దేశప్పన్, ఆనంద్, దొరవేలు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ : పేదల జీవితాల్లో వెలుగులు నింపింది జగనన్నేనని నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ అన్నారు. బుచ్చినాయుడుకండ్రిగలో శనివారం జగన్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు బీరేంద్రవర్మ, జేసీఎస్ కన్వీనరు వేలూరు రాకేష్, భానుప్రకాష్‌రెడ్డి, మునిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు మణి నాయుడు, గురునాథం, రవిరెడ్డి, సాయినాయుడు, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, గురవయ్య, కోటేశ్వరరావు, ప్రసాద్‌పాల్, జయచంద్రనాయుడు, సముద్రాల అశోక్, శివ, కిరణ్‌యాదవ్, దేవదాసు రెడ్డి, వెంకటేష్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.





శ్రీకాళహస్తి : వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, వరదయ్యపాళెం : పార్టీ శ్రేణులకు కేక్ తినిపిస్తున్న సమన్వయకర్త

వైఎస్సార్‌సీపీ పూర్వవైభవానికి కృషి

బుచ్చినాయుడుకండ్రిగ : వైఎస్సార్‌సీపీకి పూర్వవైభవం సాధించేలా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పిలుపునిచ్చారు. శనివారం బుచ్చినాయుడుకండ్రిగలో మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అధికారంలో లేకున్నా కార్యకర్తలు అధైర్యపడొద్దని అండగా ఉంటామన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి తరువాత పార్లమెంట్ నియోజకవర్గాల్లో పరిస్థితి బట్టి రెండు నుంచి మూడు రోజుల పాటు ఉండి కార్యకర్తలు, నాయకులతో సమావేశం కానున్నారని తెలిపారు. ఈనెల 13న నిర్వహించిన అన్నదాతకు అండగా కార్యక్రమం విజయవంతమైందన్నారు. అదే విధంగా ఈ నెల 27న విద్యుత్ చార్జీల పెంపుపై నిర్వహించనున్న నిరసన ప్రదర్శనలు జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు బీరేంద్రవర్మ, జేసీఎస్ కన్వీనరు వేలూరు రాకేష్, భానుప్రకాష్‌రెడ్డి, మునిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు మణినాయుడు, గురునాథం, రవిరెడ్డి, సాయినాయుడు, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, గురవయ్య, కోటేశ్వరరావు, ప్రసాద్‌పాల్, జయచంద్ర నాయుడు, సముద్రాల అశోక్, శివ, కిరణ్‌యాదవ్, దేవదాసురెడ్డి, వెంకటేష్, గోపాల్‌రెడ్డి, నాగూర్ పాల్గొన్నారు.

గిరిజనులకు భూములు కేటాయించాలి



గ్రామసభలో అర్జీలిస్తున్న గిరిజన మహిళలు

సత్యవేడు : మండలంలోని కొత్తమారి కుప్పం పంచాయతీలో చెన్నై, ఇతర ప్రాంతాలలోని ప్రభుత్వ డీకేటీ భూమిని రద్దు చేసి స్థానికంగా ఉన్న పేద గిరిజనులకు ఇవ్వాలని గిరిజనులు, సీపీఎం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు మురళి కోరారు. శనివారం కొత్తమారి కుప్పం సర్పంచ్ డి.నాగమ్మ అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. కొత్తమారి కుప్పం భూములు సర్వే నంబరు 320, 325, 332, 350 నంబర్‌లలో భూమి అన్యాక్రాంతం అయిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మస్తాన్, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, వీకేఎన్ బాషా, శ్రీరాములు రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సృజనాత్మక కృత్యాలతో విజ్ఞానం



చిత్రలేఖన ప్రదర్శనలో విద్యార్థులు

శ్రీకాళహస్తి : తొట్టంబేడు మండలంలో దిగువ సాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం ఆటవిడుపుగా చిత్రలేఖనంతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. 'విద్యతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలని, సృజనాత్మక కృత్యాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఆటలు, పాటలు, నృత్యాలు, చిత్రలేఖనం, పద్య పఠనం, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగాలో మెళకువలు నేర్చుకుంటే సర్వతోముఖాభివృద్ధికి అవి తోడ్పాటు అందిస్తాయని అన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చిత్రలేఖన ప్రదర్శన నిర్వ హించారు.

సారా ఊట ధ్వంసం

సాక్షి ఎఫెక్ట్..



సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

నారాయణవనం : సారా తయారీ, విక్రయాలపై 'సాక్షి'లో ప్రచురితమైన వార్తకు స్పందించిన ఎక్సైజ్ పోలీసులు శనివారం మండలంలో దాడులు జరిపి సారా ఊటను ధ్వంసం చేశారు. ఈనెల 17న 'గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు' శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన వార్తకు స్పందించిన ఎక్సైజ్ ఏఎస్పీ వాసుదేవ చౌదరి, పుత్తూరు సీఐ మురళీ మోహన్ అటవీశాఖ సిబ్బందితో కలిసి మండలంలోని తిరువట్యం సమీప అడవుల్లో గాలించారు. సారా తయారీకి సిద్ధంగా ఉన్న 200 లీటర్ల ఊటను ధ్వంసం చేశారు. అనంతరం తిరువట్యం దళితవాడలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. నాటు సారా తయారు చేసినా, అమ్మినా చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని వాసుదేవ చౌదరి హెచ్చరించారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు శివకుమార్, అఫ్జల్ బాష, అటవీ, ఎక్సైజ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

నారాయణవనం : ఆరోగ్యానికి, శరీర సామర్థ్యానికి యోగా అభ్యసనం దినచర్యలో భాగం కావాలని పుత్తూరు సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ అశోకరాజు అన్నారు. శనివారం కళాశాలలో నిర్వహించిన యోగా శిబిరంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోకరాజు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ యోగాను అభ్యసిస్తూ దినచర్యగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆచార్యులు చంద్రశేఖర్‌రెడ్డి, జనార్దనరాజు, అధ్యాపకులు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జిలు రమేష్, సురేష్, ప్రసాద్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తొండంబట్టు సదస్సులో 7 వినతులు

వరదయ్యపాళెం: మండలంలోని తొండంబట్టు పంచాయతీలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో స్థానిక రైతుల నుంచి 7 వినతులు అందినట్లు డిప్యూటీ తహసీల్దార్ వెంకటసుబ్బయ్య తెలిపారు. అందులో 2 వినతులకు సంబంధించి ఇంటి పట్టాలకు చెందిన సమస్యలను అక్కడికక్కడికే పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన అయిదు వినతులు మ్యుటేషన్‌కు సంబంధించినవి తర్వాత పరిష్కారం చూపుతామన్నారు. సర్వేయర్ వెంకటరమణ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం మృతిపై అనుమానాలు



ఫిర్యాదు చేస్తున్న సుబ్రహ్మణ్యం సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేతలు

శ్రీకాళహస్తి : తొట్టంబేడు మండలం బోనుపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని వారి కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి శనివారం తొట్టంబేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుడు ఆనంద్ మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అధికార పార్టీ నేతలు గ్రామ బహిష్కరణ చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుకు బొజ్జల సుధీర్‌రెడ్డి బోనుపల్లి వచ్చిన రోజు తెలుగుదేశం నాయకులు నన్ను కొట్టి నాపైనే కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే శనివారం నన్ను పోలీస్ స్టేషనుకు రావాలని పిలిచి అక్కడే కూర్చో పెట్టారని అన్నాడు. ఆ సమయంలో మా సోదరుడు సుబ్రహ్మణ్యం అకస్మాత్తుగా మృతి చెందడంపై అనేక అనుమానాలు ఉన్నాయని, సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ.. ఆనంద్‌కు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి మార్చురీలో సుబ్రహ్మణ్యం మృతదేహానికి వైసీసీ నాయకులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాలక మండలి మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు , ఉన్నం వాసుదేవనాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, గంగాధర్, శ్రీవారి సురేష్ పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలు బేఖాతర్

రేణిగుంట: రేణిగుంట మండలం, కరకంబాడి రెవెన్యూ పరిధిలో సర్వే నం.535–1లో ఉన్న బేరివాని గుంట స్థలంలో చెంగారెడ్డిపల్లికి చెందిన గిరిజనులు రెండు సెంట్ల చొప్పున స్థలంలో ఇళ్లు నిర్మించుకున్నారు. ఇవి అక్రమ కట్టడాలు కాదని, 25 మంది బాధితులు రాష్ట్ర హైకోర్టులో అక్టోబర్‌లో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే కోర్టులో కేసు నడుస్తున్నా ఇళ్లను శనివారం తెల్లవారుజామున కూల్చివేశారు.

సుప్రీం కోర్టు నిబంధనలు ఏమి చెబుతున్నాయంటే..:

- అక్రమ కట్టడాలను కూల్చే విషయంలో పబ్లిక్ సెలవు దినాల్లో ఎలాంటి కూల్చివేత పనులు చేపట్టారాదు.
- అక్రమ కట్టడాలు అయితే పడగొట్టే వారం రోజులు ముందు నోటీసులు ఇవ్వాలి
- ఉదయం 6 గంటలు పైన, సాయంత్రం 6 గంటల లోపల మాత్రమే కూల్చివేత పనులు చేపట్టాలి.
- ఏదైనా ఒక ఇల్లు పడగొట్టాలంటే ఆ ఇంట్లోని సామగ్రిని మరోచోటికి తరలించేందుకు తగిన సమయం ఇవ్వాలి. అయితే రేణిగుంటలో ఇళ్ల కూలివేతకు పాల్పడిన అధికారులు ఈ నిబంధనలేవీ పాటించకపోవడం విశేషం.

రైతు కష్టం కన్నీటిపాలు

వరుస తుపాన్‌ల ప్రభావంతో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు ఇటీవల వర్షార్పణమయ్యాయి. వరదయ్యపాళెం మండలంలోని పలు ప్రాంతాల్లో వరి పంట నీట మునిగింది. ఎన్ను దశలో పంట నేలకొరిగి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరుస తుపాన్‌లు రైతులకు అపార నష్టం మిగిల్చాయి. పంట నష్టం జరిగిందని అధికారులు గుర్తించినా సాయం అందలేదు. ప్రభుత్వ సాయం కోసం రైతన్నలు ఆశగా ఎదురు చూస్తున్నారు. – వరదయ్యపాళెం

- తుపాన్‌లతో అన్నదాత కుదేలు
- 1250 ఎకరాల్లో పంట నష్టం నివేదిక
- ప్రభుత్వ సాయానికి ఎదురుచూపులు



సంతవేలూరులో కుళ్లిన వరి నారుమడి

అష్టకష్టాలతో అప్పులు చేసి సాగు చేసిన పంట కళ్లెదుటే పాడైపోవడంతో రైతు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మండల వ్యాప్తంగా రాచర్ల, చిన్నపాండూరు, కోవూరుపాడు, సంతవేలూరు, అంబూరు, సీఎల్‌ఎస్‌పల్లి, పెద్ద పాండూరు, కడూరు, కళత్తూరు ప్రాంతాల్లో పంట నీట మునగడంతో పాటు ఎన్ను దశలో పంట పూర్తిగా నేలకొరిగి నష్టం వాటిల్లినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1250 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు.

మీనమేషాలు లెక్కిస్తున్న ప్రభుత్వం

డిసెంబర్ మాసంలో వరుస తుపాన్లతో మూడు విడతలుగా భారీ వర్షాలు సంభవించాయి. ఈ వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ఆ దిశగా పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదికలు అందాయి. అయితే నష్టానికి సంబంధించి సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది.

పంట తుడిచిపెట్టుకుపోయింది



తుపాన్ కారణంగా ఇటీవల భారీ వర్షాలు కురిశాయి. దీని కారణంగా ఎన్ను దశలో ఉన్న 7 ఎకరాల వరి పంట తుడిచిపెట్టుకుపోయింది. పంట నష్టం నమోదు చేసుకున్నారు. కానీ సాయం అందించలేదు.

– శివాజీ నాయుడు, రైతు, రాచర్ల

నారుమడులు కుళ్లిపోయాయి



తుపాన్‌ల కారణంగా సంతవేలూరులో వరి సాగు కోసం వేసిన 500 బస్తాల వరినారు మడులు కుళ్లిపోయాయి. నీట మునిగిన మరో 300 ఎకరాల వరి పంట పూర్తిగా కుళ్లిపోయింది.

– చెంగల్రాయం, రైతు, సంతవేలూరు